ఖజానాకు గండికొడుతున్న విదేశీ మద్యం

-అక్రమ మార్గాల ద్వారా నగరానికి తరలింపు
-నకిలీ విదేశీ మద్యంతో కోట్లకు పడగలెత్తుతున్న వ్యాపారులు
-ముమ్మర తనిఖీలు చేపట్టిన ఎక్సైజ్ అధికారులు

హైదారబాద్, మే 11,ప్రభాతవార్త: మహానగరంలో ఇటీవల విదేశీ మద్యం చాపకింద నీరులా నగరమంతా విస్తరిస్తోంది. ఎక్కడ కావాలంటే అక్కడ వివిధ దేశాలకు చెందిన మద్యం సీసాలు దొరుకుతున్నాయి. అధికారులు ఎంత నిఘాపెట్టినా నగరంలోని చాలా ప్రాంతాల్లో విదేశీ మద్యం అమ్మకాలు కట్టడి కాలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి దీంతో రాష్ట్ర ఖజానా అధాయానికి భారీ స్థాయిలో గండి పడుతుంది. అయితే కొన్నేళ్లుగా ఎప్పుడూ ఇంత భారీ స్థాయిలో విదేశీ మద్యం అమ్మకాలు సాగలేదని నూతన సంవత్సర వేడుకల్లో అధికశాతం విదేశీ మద్యం అమ్ముడుపోయిందని తెలుపుతున్నారు. విదేశీ మద్యం అమ్మకాలు జోరుగా సాగడంపై ఆబ్కారీ అధికారులు విస్తురుపోతున్నారు. దీనిని నిలువరించేందుకు కొన్ని రోజులుగా ప్రత్యేక నిఘా పెట్టారు. ఎక్కడెక్కడ విదేశీ మద్యం ఎవరి ద్వారా వస్తుందో ఆరా తీస్తున్నారు. దీనివెనుక ఎవరైనా ప్రముఖులు ఉన్నారా అనే కోణంలోనూ దర్యాప్తు సాగిస్తున్నారు. ఈనేపథ్యంలో శంషాబాద్‌లో ముఠాను పట్టుకున్నారు. అలాగే విదేశీ మద్యం తాగేందుకు మందుబాబులు ఆసక్తి చూపడంతో కొందరు దీని పేరుచెప్పి స్వదేశీ మద్యంను అమ్మేస్తున్నారు. విదేశీ మద్యం ఖాళీ సీసాలను సేకరించి అందులో స్థానికంగా దొరికే మద్యాన్ని నింపుతున్నారు. విదేశీ పేరుతో అధికధరలకు అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో సీసా రూ. 500 నుండి 1000 వరకు అదనంగా లబ్ధిపొందుతున్నారు.

వివిధ ప్రాంతాల్లో పట్టుబడిన విదేశీ మద్యం..

తాజాగా అక్రమ మార్గాల్లో విదేశీ మద్యాన్ని తీసుకుస్తున్న 39మందిని శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.12లక్షల విలువ చేసే 324 బాటిళ్ల విదేవీ మద్యాన్ని సీజ్ చేశారు. ఒక రాష్ట్రంలోని డ్యూటీఫ్రీ మద్యాన్ని మరో రాష్ట్రానికి తరలించడం నేరమని గోవా ,ఢిల్లీ హరియాణా నుంచి సుంకం చెల్లించని లిక్కర్‌ను తరలిస్తున్నట్లు సమాచారం అందుకుని ఈనెల 7,8 తేదీల్లో శంషాబాద్ విమానాశ్రయంలో స్టేట్ టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ,రంగారెడ్డి జిల్లా టాస్క్‌ఫోర్స్, శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్ బృందాలు నిఘా పెట్టాయి. ఈనేపథ్యంలో గోవా నుంచి వచ్చిన 39మంది బ్యాగేజీలో 324 బాటిళ్లను గుర్తించారు. ఈమద్యం విలువ రూ.12లక్షల వరకు ఉంటుందన్నారు. ఒక వ్యక్తికి ఇతర రాష్ట్రాల నుంచి ఆరుపుల్ బాటిళ్లను తెచ్చుకునే అనుమతి ఉంటుందనే తప్పుడు ప్రచారంతో ఇలా విదేశీ మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

-గత డిసెంబర్ నెలలో విదేశీ మద్యం తరలిస్తున్న వ్యక్తులను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుండి 8లక్షల విలువైన విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. న్యూఇయర్ కోసం చెన్నై నుండి నగరానికి తరలిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అదేవిధంగా గత అక్టోబర్ నెలలో జరిపిన దాడుల్లో బెంగళూర్ నుండి హైదరాబాద్‌కు విదేశీ మద్యం తీసుకొస్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు డ్రైవర్‌ను కూకట్‌పల్లిలో అరెస్ట్ చేశారు. బస్సును సీజ్ చేసి బస్సులో ఉన్న 31 విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేవలం ఇవేగాక చాలా ప్రాంతాల్లో విదేశీ మద్యంతో పట్టుబడుతున్న దాఖలాలు చాలా ఉన్నాయి. అయితే ఈమద్యం ఎక్కడి నుండి వస్తుంది,ఏఏ మార్గాల ద్వారా నగరంలోకి ప్రవేశిస్తుంది, ఎవరైనా బడాబాబులు హస్తం ఉందా అన్న కోణంలో పరిశీంలించి వారిపై చర్చలు తీసుకోవాల్సిన బాధ్యత ఎక్సైజ్ అధికారులపై ఉంది. లేనిపక్షంలో ప్రభుత్వ ఆధాయానికి భారీగా గండిపడే అవకాశం ఉంది.

హైదరాబాద్ వార్త

భానుడి ప్రతాపం..ఆరోగ్యంపై ప్రభావం

-పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
-పొంచి ఉన్న డీహైడ్రేషన్ ముప్పు

హైదరాబాద్, మే 11 ప్రభాతవార్త

పగటి ఉష్ణోగ్రతలు నెమ్మదిగా పెరుగుతున్నాయి. తాజాగా గరిష్టంగా 37 డిగ్రీల సెల్సియస్ దాటింది. రానున్న నాలుగురోజుల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. నిత్యం ఎండలో తిరిగేవారు కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వీరికి ఎక్కువగా డీ హైడ్రేషన్ ముప్పు ఎక్కువ. పిల్లలు, వృద్ధులు, గర్భిణులు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వ్యాయామం, ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలన్నారు. వ్యాయామం ఉదయం ఆరు నుండి ఏడు గంటల మధ్య పూర్తి చేసుకోవాలి. బారెడు పొద్దెక్కిన తర్వాత వాకింగ్ వద్దు, బయట పనులు ఉదయం 9గంటలలోపు పూర్తి చేసుకోవాలి. మధ్యాహ్నం 3 గంటలోపు ఎండలో తిరగడం మంచిది కారు. పిల్లల్ని సాయంత్రం తర్వాతే ఆడుకోనివ్యాలి. ఉక్కపోతకు చెమట రూపంలో శరీరంలో నీరంతా బయటకు పోతున్నపుడు నీరసం వస్తుంది. అలసట, నిస్సత్తువ ఉంటుంది. మంచి ఆహారం, ఆరోగ్య పానీయాలతో నిస్సత్తువకు చెక్ పెట్టవచ్చునని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని చెబుతున్నారు. మాంసాలు, ఉప్పు, కారం ఉండే కూరలు, వేపుళ్ళు ఎక్కువగా తీసుకోవద్దు. నీళ్ళ శాతం ఎక్కువగా ఉండే ఆకుకూరలు, కూరగాయలతో చేసుకునే పదార్థాలు తీసుకోవడం మేలు చేస్తాయి. ఉప్పు కలిసిన నిమ్మరసం, మజ్జిగ, ఓఆర్ఎస్ లాంటి ద్రావణాలు తీసుకుంటే నీరసం దరిచేరదు. కీరదోస, క్యారెట్, క్యాబేజి, ఉల్లి, టమాటా ముక్కలు, పెరుగుతో సలాడ్లు ఎక్కువగా తీసుకుంటే శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవచ్చు. లెమన్ రైస్, కొత్తమీర రైస్, పుదీనా రైస్, పాలక్ రైస్ చేసుకోవడం వల్ల శరీరానికి మంచి పోషకాలు అందుతాయి. అవసరమైతే ఉదయం సాయంత్రం చపాతీలు తీసుకోవచ్చు. మధ్యాహ్నం మాంసాహారం తినకపోవడం మంచిది. భోజనం తరువాత ఏదైనా ఒక ఫ్రూట్ తప్పనిసరిగా తీసుకోవాలి. మామిడి, కర్బూజ, పైనాఫిల్, బొప్పాయి లాంటివి తీసుకుంటే శరీర ఉష్ణోగ్రతలను సమతుల్యంగా ఉంచుతాయి. భోజనం చివర పెరుగు లేదంటే మజ్జిగ తీసుకుంటే శరీరానికి సోడియం, పొటాషియం అందుతుంది. నిస్సత్తువ దరిచేరదు. ఎండలో ఎక్కువ పనిచేసేవారు అన్నంతో పాటు ములక్కాయ, సొరకాయ, పొట్లకాయ, క్యారెట్, అనపకాయ ముక్కలు వేసి సాంబారు చేసుకోవాలి. నగరంలో ఎండల తీవ్రత పెరిగింది. పగటిపూట భానుడు భగ్గు మంటున్నారు. గరిష్ట ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వాతావరణం పొడిగా మారడంతో చాలా ప్రాంతాలలో 37 డిగ్రీలపైనే నమోదయ్యాయి.రాత్రి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఉక్కపోత మొదలైంది. రాగల మూడు రోజుల వరకు వాతావరణం పొడిగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పగటి ఉష్ణోగ్రతలు 36 నుంచి 39 డిగ్రీల మధ్య, రాత్రి ఉష్ణోగ్రతలు 19 నుంచి 22 డగ్రీల మధ్య నమోదయేనయ అవకాశం ఉందని సూచించింది.

నెంబర్ ప్లేట్ కదాని నిర్లక్ష్యం చేస్తే..భారీ మూల్యం

- రాచకొండ ట్రాఫిక్

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కమిషనర్ సత్యనారాయణ

హైదరాబాద్, మే 11 ప్రభాతవార్త: రాచకొండ కమీషనరేట్ పరిధిలోని సరైన వాహన రిజిస్ట్రేషన్‌తో పాటు సరైన నెంబరు ప్లేట్స్ లేని వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ పోలీస్ జాయింట్ కమీషనర్ సత్యనారాయణ హెచ్చరించారు. ఎల్‌బినగర్ జోన్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల చైన్‌స్నాచింగ్‌లు, దొంగతనాలు, ఈవ్ టీజింగ్‌లకు పాల్పడే వ్యక్తులు,నేరస్థులు ఎక్కువగా వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో పాటు నెంబర్లు ప్లేట్స్ లేని వాహనాలపై తిరుగుతూ తప్పించుకుంటున్నారన్నారు. అందుకే కమీషనరేట్ పరిధిలో మొత్తం 15 స్పెషల్ టీం లను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలను ముమ్మరం చేసి నేరస్థులను ఆగడాలను అరికట్టడానికి స్పెషల్ డ్రైవ్‌లను ఏర్పాటుచేశామన్నారు. ఈ ప్రక్రియలో సామాన్యులు బలి కావద్దని అందుకే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా నెంబర్ ప్లేట్ తో పాటు తమ వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలను సరిచూసుకోవాలన్నారు. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 48 వేల వాహనాలపై చలాన్లు విధించామన్నారు. అదేవిదంగా సరైన నెంబరుప్లేట్ లేని వాహనాలపై తిరుగుతున్నవారికి మోటర్ వెహికల్ యాక్ట్ కూడ నమోదు చేసి జైలుకు సైతం పంపడం జరుగుతుందన్నారు. అదే విదంగా ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు ఎక్కువగా ఉండకుండా నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ డిసిపి డి శ్రీనివాస్, అడిషనల్ ట్రాఫిక్ డిసిపి శ్రీనివాస్‌కుమార్, ఎల్‌బినగర్ ఏసిపి హరికృష్ణ, శ్రీనివాస్‌రావు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

పట్టింపులకు పోకుండా...చర్చలకు పిలవండి

-జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లు పరిష్కరించండి
-సిఎం కెసిఆర్‌కు ఎంపి.ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

హైదరాబాద్, మే 11,ప్రభాతవార్త: గతకొద్దిరోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను చర్చలకు పిలిచి వారి డిమాండ్లు పరిష్కరించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు పంచాయితీ, ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులతో కలిసి ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. పంచాయితీ కార్యదర్శులను విధుల్లోకి తీసుకున్నప్పుడు మూడు సంవత్సరాల్లో రెగ్యూలరైజ్ చేస్తామని నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారన్నారు. కానీ జివో 26 ద్వారా మరో ఏడాదికి పొడిగించడం జరిగిందన్నారు. అయినప్పటికీ జీవో 26 ప్రకారం మరో ఏడాది పనిచేసి నాలుగు సంవత్సరాలు గడిచినా కూడా రెగ్యూలరైజ్ చేయకపోవడంతోనే వారు సమ్మెకు వెళ్లడం జరిగిందన్నారు. ఇప్పటికే వీరి న్యాయమైన డిమాండ్లకు ప్రజాసంఘాలు ,వివిధ రాజకీయ పక్షాలు, అధికార పార్టీ శాసనసభ్యులు సైతం మద్దతు తెలిపారని కానీ ఇంతవరకు ప్రభుత్వం తగురీతిలో స్పందించకపోవడం సమంజసం కాదన్నారు. సిఎం కెసిఆర్ ప్రతిష్టకు పోకుండా తమ బిడ్డల్లాగా భావించి ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని కృష్ణయ్య కోరారు. ఈసమావేశంలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్, భూపేష్ సాగర్, వేముల రామకృష్ణ, నందగోపాల్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దలను గౌరవించుకోవడం ఉత్తమ సంస్కారం

-తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి

పొత్తూరి సుబ్బారావును సత్కరిస్తున్న డాక్టర్ కె.వి.రమణాచారి

చిక్కడపల్లి, మే 11 ప్రభాతవార్త: పెద్దలను, తల్లిదండ్రులను స్మరించుకోవడం ఉత్తమ సంస్కారమని, దీని వల్ల ఆయుష్షు, ధనం కలుగుతాయని ప్రాచీన సూక్తి అని తెలంగాణప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన గానసభ నిర్వహణలో మూడు రోజుల పాటు జరిగే గానసభ వ్యవస్థాపకులు కళాసుబ్బారావు జయంతి సమావేశాల ముగింపు సభకు ముఖ్యఅతిథిగా కె.వి.రమణాచారి హాజరై కళాసుబ్బారావు సాహితీ పురస్కారాన్ని సాహితీకిరణం ఎడిటర్ పొత్తూరి సుబ్బారావుకు అందించి ప్రసంగించారు. కళాసుబ్బారావు కార్యదక్షుడు అని, ఆయన వ్యక్తి స్థాయి నుంచి వ్యవస్థగా ఎదిగారని అన్నారు. పొత్తూరి సుబ్బారావు సాహిత్య పత్రికను నిరాటకంగా నడుపుతూ సేవ చేస్తున్నారని కొనియాడారు. తల్లిదండ్రులను గుర్తుచేసుకునే విధంగా కళాజనార్దనమూర్తి మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమం మనకందరికి స్ఫూర్తివంతమైంద న్నారు. మంచి భావాన్ని కలిగించే విధంగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం విశేషమన్నారు. ఎవరైతే మంచి పనిచేస్తారో ఆ మంచిని హర్షించాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత జడ్జ్ బూర్గుల మధుసూదన్, బి.అపర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందు మల్లాది ఉష బృందం ఆధ్వర్యంలో గానగోష్ఠి ఆకట్టుకుంది.

స్ఫూర్తిప్రధాత మహాత్మ జ్యోతిరావు పూలే

-వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్

సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్లు

తార్నాక, మే 11 ప్రభాతవార్త: స్ఫూర్తిప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయనను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఓ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ పేర్కొన్నారు. మహాత్యా జ్యోతిరావు పూలేకు మహాత్మా అనే బిరుదును ప్రధానం చేసిన రోజును పురస్కరించుకొని ఓ.యూలో మహాత్మా జ్యోతిరావు పూలే రిసర్చ్ సెంటర్ డైరెక్టర్ డా. చల్లమల వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో ఓ.యూ ఎస్సీ,ఎస్టీ, సెల్ బీసీ మైనార్టీ సెల్, బీసీ సెల్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన విసి ప్రొ.రవీందర్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో ఆధునిక కాలానికి అనుగుణంగా విప్లవాత్మకమైన మార్పులు రావాలని సూచించారు. ఏకులం వారు అయినా మరొక కులాన్ని నిందించకుండా తమకు తాము అభివృద్ధిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్టార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణ, ప్రొ.అడపా సత్యనారాయణ, ప్రొ.ఐ.తిరుమలి, ప్రొ.కె.శ్రీనివాసులు, ఐసీఎస్ఎస్ఆర్ డైరెక్టర్ ప్రొ.బి.సుధాకర్ రెడ్డి, ప్రొ.కొండా నాగేశ్వర్‌రావు, మైనార్టీ సెల్ డైరెక్టర్ డా.రహీమున్నీసా ఐసీఎస్ఎస్ఆర్ డైరెక్టర్ డా. కృష్ణకుమార్, డా.చంద్రునాయక్, డా. అంజయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన జాతీయ నృత్యోత్సవ్

చిక్కడపల్లి, మే 11 ప్రభాతవార్త:

ప్రముఖ సాంస్కృతిక విద్యాసేవా సంస్థ సృజన కల్చరల్ అండ్ లిటరరీ సంస్థ అధినేత్రి అంజనాచౌదరీ ఆధ్వర్యంలో ఎన్ఎండిసి సౌజన్యంతో జాతీయ నృత్యోత్సవ్ కార్యక్రమాలు అంగరంగ వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. పన్నెండు రాష్ట్రాల్లో ఈ ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఛత్తీజ్‌గడ్‌లోని బాచెల్లి బైల క్లబ్‌లో జరిగాయి. రమ్య కూచిపూడి నాట్యంతో ప్రారంభమైన ఈ ప్రదర్శన టెక్రం వర్మ జానపదం, రిత్విక్ వెంకట్ అర్ధనారీశ్వరం, అచ్యుత, మానస కథక్ నృత్యం, వినోద్, ఆనంద్ పెరిణి నృత్యం, రమణకుమారి ఒడిస్సీ నాట్యాలను ప్రదర్శించారు. అనంతరం అతిథులుగా హాజరైన ఎన్ఎండిసి అధికారులు విజయభాస్కర్, ధర్మేంద్ర ఆచార్య, అంబడి, ఫాల్గుని కళాకారులను సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహక సంస్థ కార్యదర్శి రమ్య శశిసుధీర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నృత్యోత్సవ్ కార్యక్రమం నిర్వహించిన దృశ్యం

కనులపండువగా సాగిన శృంగార రథోత్సవం

చిక్కడపల్లి, మే 11 ప్రభాతవార్త:

చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి స్వామివారు శృంగార రథోత్సవంపై అధిరోహించారు. పాంఛరాత్రాగ శాస్త్రోక్తంగా ఉత్సవాలను ఆలయం వ్యవస్థాపక వంశీయులు స్వర్గీయ గుడిదేవుని రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు, ఆలయం వంశీకులు గుడిదేవుని శ్రీనాథ్‌గౌడ్, ఈవో కె.రామాంజనేయుల ఆధ్వర్యంలో విష్వక్సేన పూజ, రక్షాబంధనము, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, మహానివేదన, మంత్రపుష్పం వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పఠాధివాసము, హవనము, భేరిపూజ, దేవతాహ్వానము, హవనము, బలిహరణము కార్యక్రమాలను నిర్వహించారు. కోవిడ్ కారణంగా స్వామివారు గజవాహనంపై ఆలయం వెలుపలే ఊరేగారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో లలిత సహస్ర, విష్ణుసహస్రనామ పారాయణాలను నిర్వహించారు. భక్తులు సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయం వెలుపల సాంస్కృతిక కార్యక్రమాలు,లలిత సహస్ర, విష్ణుసహస్రనామ పారాయణాలు నిర్వహించారు. కాగా శుక్రవారం పూర్ణాహుతి, చక్రతీర్థము, ద్వాదశారాధన, శ్రీ పుష్పయాగం, దేవతోద్వాసన ఉంటుంది. 13న ఘటాభిషేక కార్యక్రమాన్ని 81 కలశాలతో జరుగుతుంది. ఈ సందర్భంగా స్వామివారి వెండిపూత ఘటాభిషేక అష్టలక్ష్మి కలశాలను ఇవ్వడం జరుగుతుంది. అదే రోజు రాత్రి స్వామివారి శృంగార డోలోత్సవం అనంతరం వేదపండితులకు సన్మాన కార్యక్రమం ఉంటుంది.

ఒయూలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మదహనం

తార్నాక, మే 11 ప్రభాతవార్త:

యాదవులు, మంత్రి తలసాని పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఒ.యూలో బీఆర్ఎస్వీ సీనియర్ నాయకులు నక్క శ్రీశైలం యాదవ్ ఆద్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మదహనం చేశారు. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు పేడ రుద్ది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నక్క శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ ఓటుకు నోటులో చిక్కిన రేవంత్‌రెడ్డి మంత్రి తలసానిపై, యాదవ్ జాతీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను రేవంత్‌రెడ్డి వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో రేవంత్ రెడ్డిని ఎక్కడ తిరుగనీయకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఆయన అగ్రకుల ఆహంకారంతో యాదవులను చిన్నచూపు చూస్తే సహించేదిలేదన్నారు. గొల్లకురుమలతో పెట్టుకుంటే రాజకీయ భవిష్యత్‌లేకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు నాగారం ప్రశాంత్, రమణ, శ్రీకాంత్ యాదవ్, పెసర కొండ కిషోర్, శశి, రామకృష్ణ, ముథున్, ప్రసాద్, అవినాష్, నాగేంద్రరావు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని కళాశాలల చైర్మన్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

-ఏబివిపి డిమాండ్

ఉన్నతవిద్యామండలి వద్ద ధర్నాచేస్తున్న ఏబివిపి నాయకులు ఝాన్సీ, కమల్‌సురేష్, శ్రీకాంత్, మహేష్, దీప్తి, కళ్యాణి తదితర విద్యార్థులు

నాంపల్లి, మే 11 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించడకుండా అడ్మిషన్లు చేసుకుని లక్షల రూపాయాల డొనేషన్లు దండుకొంటూ 6వేలమంది విద్యార్థులను రోడ్డుమీద పడేసిన శ్రీనిధి, గురునానక్ కళాశాలలను రద్దుచేసి చైర్మన్లపై క్రిమినల్ కేసునమోదుచేసి రిమాండ్ చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏబివిపి ఆధ్వర్యంలో గురువారం హైయ్యర్ ఎడ్యుకేషన్ ముందు పెద్దయెత్తున నిర్వహించిన ధర్నాలో రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కమల్ సురేష్ తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత ఉస్మానియా, కాకతీయ తదితర అన్ని విశ్వవిద్యాలయాలను ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీల స్థాయిలో అభివృద్ధి చేస్తానని ప్రగల్భాలు పలికిన కెసిఆర్ నేడు వాటికి నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమై బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులను భర్తీచేయకుండా అభివృద్ధిని తుంగతోతొక్కేసి కేవలం ఫండింగ్ ఇచ్చే కళాశాలలను ప్రోత్సహిస్తున్నారని ధ్వజమెత్తుతూ ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఆయా పోస్టులను భర్తీచేయాలని, మహిళా విశ్వవిద్యాలయానికి ప్రకటించిన విధంగా 100కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఏబివిపి నగర కార్యదర్శి శ్రీకాంత్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు మహేష్, హరిప్రసాద్, పరశురాం, ప్రతీక్, దీప్తి, రేవంత్, కార్తీక్, ప్రణయ్, పాష, కళ్యాణి తదితర నాయకులు, విద్యార్థులను అరెస్టుచేసి గోషామహల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

బొడ్రాయి ప్రతిష్టాపన పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

ధారూర్ మే11,ప్రభాతవార్త :
మండల పరిధిలోని గడ్డమీది గంగారం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరై అమ్మవారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని,పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు నాయక్,రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజయ్య,మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి,యూత్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, కార్యకర్తలు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

భూతగాదాలతో ఇరువర్గాల ఘర్షణ

చౌడపూర్ మే11,ప్రభాతవార్త :
మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో 2.2 ఎకరాల భూమి విషయంలో ఇరు వర్గాల మధ్య పరస్పరం దాడులు చేసుకున్నారు.ఫిర్యాదుదారుడు గజ్జి మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం...మల్కాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 99,2.2 ఎకరాల భూమి విషయంలో కోర్టులో కేసు ఉన్నప్పటికి,దాయాదుల వర్గం ట్రాక్టర్‌తో దున్నేటప్పుడు,అడ్డుకోవడంతో గజ్జి మల్లయ్య కుటుంబ సభ్యులపై దాయాదులు కర్రలు,కారంపొడితో దాడులు చేశారని సర్జికల్ బ్లేడ్లతో మల్లయ్య కుటుంబ సభ్యుడిపై దాడి చేయగా గొంతు ,పొట్టపై గాయాలయ్యాయని దాడి చేసిన వారిపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండ ఉంటుంది -మంత్రి మల్లారెడ్డి

మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబ సభ్యులకు ఇన్యూరెన్స్ డబ్బులు రెండు లక్షలు అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మే 11, ప్రభాతవార్త:
బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మండలంలోని ఫకీర్ టెక్కాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వాద్య కృష్ణ నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి పార్టీ ఇన్యూరెన్స్ ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయలను గురువారం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి చేతుల మీదుగా మృతుడి భార్య మంజులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు రమేష్, సర్పంచులు కొంతం వెంకట్ రెడ్డి, ఎస్‌టీ సెల్ అధ్యక్షుడు పవన్ నాయక్, ఎఫ్ఎస్‌సీఎస్ డైరక్టర్ మహేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం : సర్పంచ్ మోహన్‌రెడ్డి

కందనెల్లిలో బోరు వేయిస్తున్న సర్పంచ్

పెద్దేముల్, మే 11, ప్రభాతవార్త:
గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని సర్పంచ్ టీ.మోహన్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలం కందనెల్లి ఎస్‌సీ కాలనీలో తాగునీటి సమస్య ఉన్నందున గురువారం సర్పంచ్ మోహన్‌రెడ్డి బోరు వేయించారు. ఈ సందర్భంగా టీ.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ప్రభుత్వ హయంలో పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని అన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఎంతో కృషిచేస్తున్నారని, అందుకు సరిపడా నిధులు మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు. ఎన్నికలలలో ఇచ్చిన హామీలను దశల వారిగా నెరవేరుస్తున్నామని అన్నారు. పార్టీల కతీతంగా గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అందుకు ప్రతిఒక్కరు సహకరించాలని అన్నారు. గ్రామస్థులు సహకరిస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమని, కందనెల్లి గ్రామాన్ని మండలంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనంతయ్య, గ్రామస్థులు మున్నాబాయ్, రమేష్‌కుమార్, శ్రీనివాస్, మొగులప్ప, పెంటయ్య, యేసప్ప, బి.శ్రీనివాస్, అంజిలప్ప, నర్సమ్మ, అమృతమ్మ పాల్గొన్నారు.

జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగ నియామకానికి దరఖాస్తులు స్వీకరణ

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖలో మహిళా సాధికారత కోసం జిల్లా కేంద్రం యందు కాంట్రాక్ట్ ప్రతిపాదికన ఉద్యోగ నియమకానికి అర్హులైన స్థానిక అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు వయోపరిమితి 25 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల ఎస్టి,ఎస్సీ,బిసి అభ్యర్థులకు 5 సంవత్సరాల సడలింపు ఉంటుందని అభ్యర్థుల అప్లికేషన్ ఫారాలను ఈ నెల 12 నుండి స్వీకరించబడతాయని ఆమె పేర్కొన్నారు.అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా ఫామ్‌తో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని సంబంధిత సర్టిఫికేట్ జత చేసి కలెక్టరేట్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయం రూమ్ నెంబర్ ఎస్-9లో దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించవలేను దరఖాస్తులు సమర్పించడానికి చివరి రోజు ఈనెల 26 మరింత సమాచారం కోసం మహిళ శిశు సంక్షేమ శాఖ కార్యాలయమును సంప్రదించాలని లేదా టెలిఫోన్ నెంబర్లను 9866168198,919849672296 సంప్రదించాలన్నారు.

బస్తీ దవాఖానాలతో కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు : మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, మే 11, ప్రభాతవార్త:
ప్రజలకు సత్వరమే కార్పొరేటు స్థాయి వైద్యసేవలు అందించేందుకు ప్రతి బస్తీలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ యంనంపేట్, పోచారం గ్రామాల్లో గురువారం మంత్రి మల్లారెడ్డిచే బస్తీ దవాఖానాలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయా వార్డుల్లో దాదాపు 20 లక్షలతో నిర్మించిన బస్తీ దవాఖానాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోచారం, యంనంపేట్‌లలో బస్తీ దవాఖానాలు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు తక్షణమే వైద్యసేవలు అందించడానికి అందుబాటులో దవాఖానాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిఎంహెచ్‌వో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎ. సురేశ్, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు నర్రి ధనలక్ష్మి, బద్దం మమత, సింగిరెడ్డి సాయిరెడ్డి, చింతల రాజశేఖర్, మెట్టు బాల్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అక్రం

పోచారంలో బస్తీ దవాఖానాను రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

అలీ, ఏఈ. నరేశ్, మేనేజర్ నర్సింహులు, పిహెచ్‌సీ డాక్టర్ శోభాన, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, బాలేశ్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులు అబ్బవతి నర్సింహ, బోక్కా బుచ్చిరెడ్డి, నర్రి కాశయ్య, బి. జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలి

షాబాద్, మే 11. ప్రభాతవార్త :
నేడు షాబాద్ మండలానికి వస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఎలుగంటి మధు సూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని నాందార్ ఖాన్‌పేట్‌లో నిర్వహించారు. చేవెళ్ల నియోజకవర్గం సమన్వయ కమిటీ చైర్మెన్ చింపుల సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి పామెన భీంభరత్, పార్టీ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్‌లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... నేడు షాబాద్ మండలానికి సీఎల్పీనేత భట్టి విక్రమార్క పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర వస్తుందని, శుక్రవారం ఉదయం 8గంటలకు మద్దూర్ నుంచి హైతాబాద్‌లో చందన్‌వెల్లి భూబాదితులతో మాట్లాడి అక్కడి నుండి మాచన్‌పల్లి, నాగర్‌కుంట, షాబాద్‌లో సాయంత్రం కార్నర్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈయాత్రను విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. లక్ష్మిదేవిపల్లి ప్రాజెక్టు పూర్తి చేసి ఎన్నికల్లో ఓట్లు అడుగుతా మని చెప్పిన సీఎం కేసీఆర్ ఇప్పుడు పనులు చేయకుండానే ఏం మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే లక్ష్మిదేవిపల్లి ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. రంగారెడ్డి, పాలమూరు ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని సచివాలయంలో మంత్రులతో సమావేశం నిర్వహించి సీఎం కేసీఆర్‌కు తొమ్మిది న్నర సంవత్సరాలు అయిన గుర్తుకు రాలేదని విమర్శించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ ఇప్పుడు అప్పుల బడ్జెట్ చేశాడన్నారు. బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారన్నారు. దళిత సీఎం, దళితులకు

సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

మూడెకరాల భూ మి, డబుల్ బెడ్ రూం ఇండ్లు, కేజీటూపీజీ హామీలను నెరవేర్చని సీఎంకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రూ.500కే గ్యాస్, దళిత, గిరిజనులకు మూ డెకరాలు భూమి, ధరణి పోర్టల్ తొలగిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ హయంలో రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ప్రస్తుతం రూ.1200లకు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందన్నారు. రాష్ట్రంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, పార్టీ నాయకులు రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, పెంటారెడ్డి, రవీందర్, రషీద్‌పటేల్, శేఖర్, గౌరీశ్వర్, అక్తర్, రాజు, ప్రశాంత్, జలీల్, యాదయ్య, నర్సింలు తదితరులు ఉన్నారు.

విఐపిల భద్రతే పిఎస్‌ఓల ప్రథమ కర్తవ్యం : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
విఐపిల భద్రతనే పిఎస్‌ఓల ప్రథమ కర్తవ్యం అని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి పేర్కొన్నారు.గురువారం వ్యక్తిగత భద్రత అధికారులు (పిఎస్ఓ / గన్‌మెన్)లతో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... పిఎస్ఓ అధికారులు క్రమశిక్షణతో నీట్ టర్న్ ఔట్‌తో విధులు నిర్వహించాలని, విధులు నిర్వహించే విఐపి అధికారుల భద్రతనే తమ యొక్క ముఖ్యలక్ష్యమని ప్రతి ఒక్క పిఎస్ఓ అధికారులు చేయాల్సిన మరియు చేయకూడని పనుల గురించి కచ్చితంగా తెలుసుకొని ఉండాలని విఐపి రక్షణ విషయంలో నిర్లక్ష్యం చేయరాదు విఐపి, బ్లడ్ గ్రూప్ మొదలగు వివరాలు తెలుసుకోవాలి ప్రతి నిత్యం విఐపి ప్రోగ్రామ్ గురించి సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలి పిఎస్ఓ,తన ఆయుధమును జాగ్రత్తగా ఉంచుకోవలేను.కొత్త వ్యక్తులు,అపరిచిత వ్యక్తులు,పరిసర ప్రాంతములలో తిరుగుతూ ఉంటే గమనించవలేను అవసరం ఉన్నచో పోలీస్ అధికారులకు తెలియజేయాలి పిఎస్ఓలు ఎట్టి పరిస్థితిలోనూ విఐపిలను ఒంటరిగా వదిలి వెళ్లరాదు. పిఎస్ఓలు తమకు అప్పగించిన ఆయుధములు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకొని,విఐపి/వివిఐపి వాహనాలపై కూడా నిఘా ఉంచుతూ ప్రతి ఉదయం విఐపి ,వివిఐపి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలి పిఎస్ఓ అధికారులు పోలీస్ గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని విధులలో నిర్లక్ష్యం చేసిన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్,డిఎస్పీ ,ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ,ఐటిడిసిటి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ రావు,ఆర్ఐ రత్నం,ఎస్ఐ శ్రీశైలం,పిఎస్ఓ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

లాల్‌గడిమలక్‌పేట్‌లో జరిగిన శ్రీఅభయాంజనేయస్వామి పునః ప్రతిష్ట పూజలు

-పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, మాజీ మేయర్, వివిధ పార్టీల నాయకులు

లాల్‌గడిమలక్‌పేట్‌లో శ్రీఅభయాంజనేయస్వామి ప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట సందర్భంగ పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి,జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి, పాల్గొన్న నాయకులు, భక్తులు

శామీర్‌పేట, మే 11, ప్రభాతవార్త
లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ సమీపంలో శ్రీఅభయాంజనేయస్వామి పునప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట సందర్భంగ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం శామీర్‌పేట మండలలంలోని లాల్‌గడిమలక్‌పేట్ గ్రామంలోని మందాటి మధుమోహన్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రం వద్ద నూతనంగ నిర్మించిన శ్రీఅభయాంజనేయస్వామి పునప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాలు జరిగాయి. మూడు రోజులు నుంచి ఈ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. అంగరంగ వైభవంగ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగ జరిగాయి. వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. లాల్‌గడిమలక్‌పేట్ గ్రామ పరిధిలో నూతనంగ నిర్మించిన శ్రీఅభయాంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి భక్తులు శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. మూడు రోజుల పాటు పూజలు జరిగి గురువారం సాయంత్రంతో ముగిశాయి. ఈ ప్రతిష్ట పూజా ముగింపు కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, టిపిసిసి నాయకులు,జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి, నగర మాజీ మేయర్ బండ కార్తిక్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, గ్రామ ఎంపిటిసి ఇందిరరాజిరెడ్డి, గ్రామ సర్పంచు వనజశ్రీనివాస్‌రెడ్డి, పలువురు భక్తులు పాల్గొని శ్రీఅభయాంజనేయస్వామిని దర్శించకున్నారు.

శ్రీఅభయాంజనేయస్వామి ప్రతిష్ట,ధ్వజస్థంభ ప్రతిష్టల సందర్భంగ ప్రత్యేక పూజలు జరిగిన దృశ్యం

భారత రాజ్యాంగ గ్రంధాన్ని ప్రతి పౌరులకు ఉచితంగా అందించాలి

శామీర్‌పేట, మే 11, ప్రభాతవార్త
భారత రాజ్యాంగ గ్రంధాన్ని తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరునికి ఉచితంగ అందజేయాలని ధర్మ సమాజ్ పార్టీ (డిఎస్‌పి) నాయకులు డిమాండ్ చేశారు. గురువారం శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణను కలిసి వారు వినతిపత్రాన్ని అందజేశారు. ధర్మ సమాజ్ పార్టీ (డిఎస్‌పి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ గ్రంధాన్ని ప్రతి పౌరునికి ఉచితంగ అందించాలని డిమాండ్ చేశారు. శామీర్‌పేట మండల కన్వీనర్ వివేక్ మహారాజ్ మాట్లాడుతూ దేశంలో అట్టడుగు వర్గాల ప్రజలు బిసి,ఎస్సీ,ఎస్టీ భారత రాజ్యాంగం ధ్వారానే లబ్ది పొందుతున్నారని ఈ విషయాన్ని తెలియజేయటం జరిగిందన్నారు. అయితే కానీ ఈ పాలకవర్గాలు 70సంవత్సరాల నుంచి భారత రాజ్యాంగం విలువలను ఏ ఒక్కరు కూడ సామాన్య ప్రజలకు తెలియజేయకుండ పరిపాలన చేస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగాన్నే కనుమరుగు చేయాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. రాజ్యాంగం వల్లనే పరిపాలనలోకి వస్తున్న సంగతి మర్చిపోయారని అన్నారు. సామాన్య ప్రజలకు ఇప్పటి వరకు తెలియజేయటం లేదని అన్నారు. దీని కోసం భారత రాజ్యాంగ గ్రంధాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి పౌరునికి ఉచితంగ అందజేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగ శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణకు వారు మండల కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. దీనిలో శామీర్‌పేట మండల ధర్మసమాజ్ పార్టీ నాయకులు వివేక్‌మహారాజ్‌తో పాటు మహేందర్, అరవింద్,జగదీశ్, నరేశ్, ప్రభు, కృష్ణ, కరుణాకర్, ప్రతాప్, శ్యామ్, రాకేశ్,వివిధకుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శామీర్‌పేట మండల తహసీల్దార్ సత్యనారాయణను ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కలిసి వినతిపత్రంను అందజేసిన దృశ్యం

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు అభినందనలు

-మండల బిఎస్పి కన్వినర్ చేవెళ్ల ప్రభుచరణ్

మొయినాబాద్, మే 11, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో బిఎస్పి అధికారంలోకి రాగానే తెలంగాణ బిఎస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను సిఎం, అభ్యర్థిగా ప్రకటించడం తెలంగాణ రాష్ట్రంలోని బహుజనుల్లో గొప్ప ఉత్సహాన్ని ఉరకలువేస్తుందని, మొయినాబాద్ మండల బిఎస్పి కన్వినర్ చేవెళ్ల ప్రభుచరణ్, అన్నారు, ఆదివారం సరుర్‌నగర్‌లో మైధానంలో జరిగిన తెలంగాణ భరోసా సభలో బిఎస్పి జాతీయ అధ్యక్షురాలు, బైన్‌జి మాయవతి, రాష్ట్ర బహుజనులందరి ముందు సరుర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన భారి సభలో సిఎం అభ్యర్థిగా ప్రకటించడంతో తెలంగాణ బిఎస్పి నాయకుల్లో, కార్యాకర్తల్లో ఒక తెలియని ఉత్సహం ఉరకలు వేస్తుందిని తెలిపారు, ఈ సందర్భంగా ఆదివారం తెలంగాణ భరోస సభ విజయవంతం అయినందున ముఖ్య కార్యాకర్తల సమావేశం నిర్వహించి, విజయోత్సవ సమ్మేళనం నిర్వహించారు, ఈ సందర్భంగా మొయినాబాద్ మండల కన్వినర్ చేవెళ్ల ప్రభుచరణ్ డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసి ప్రత్యేకంగా బోక్కే ఇచ్చి అభినందనలు తెలియజేశారు, ఈ సందర్భంగా ప్రభుచరణ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఎస్పి పార్టీ సత్తా ఎంటో చూపుతామని, తెలంగాణ ప్రజలు ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీని, ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిల్లో లేరని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంటే తెలంగాణ నిరుద్యోగ విద్యార్థులకు భరోసా అని అన్నారు.డా,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు, మండలంలోని ప్రతి గ్రామంలోని బహుజనులంతా వివిధ పార్టీల్లో ఎంత పనిచేసినా అవి ఆదిపత్య కూలాలకు చెందిన పార్టీలని వాటిలో ఎప్పటికి బహుజనులు బానిసలుగానే వారు చూస్తారని, బిఎస్పి పార్టీ బిసీల కోసం పుట్టిన పార్టీ అని, అన్ని బహుజన కూలాలను ఏకం చేసి, బహుజనులకు ఈ రాష్ట్రంలోని రాజకీయంలో భాగస్వాములు అవుతారని ఆయన తెలిపారు, ప్రతి పేద వర్గాల్లో గొప్ప, గొప్ప మేధావులను బిఎస్పి పార్టీ తయారు చేయబోతుందని తెలిపారు, బిఎస్పి పార్టీలోకి బహుజనులంతా రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలి

క్రికెట్‌లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

కీసర,మే11,ప్రభాతవార్త:
క్రీడాకారులు క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.గోదుమకుంట గ్రామంలో గురువారం కీశే మాజీ సర్పంచ్ ఎర్రోళ్ల సత్తిరెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన కుమారుడు ఎర్రోళ్ల పర్వత్‌రెడ్డి నిర్వహించారు. ముందుగా మంత్రి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల వల్ల గ్రామాల మధ్య మైత్రీ యువకుల మధ్య స్నేహసంబందాలు పెంపొందించడానికి దోహదపడుతాయన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి,ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల ఉపాధ్యక్షుడి ఎన్నిక

బొంరాస్‌పేట్,మే 11ప్రభాతవార్త
బొంరాస్‌పేట్ మండల ఉపాధ్యక్షుడి అకస్మిక ఎన్నిక శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పాండునాయక్ ఓ ప్రకటలో తెలిపారు.స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్న మండల ఉపాధ్యక్షుడి అకస్మిక ఎన్నికకు మండల పరిధిలోని ఎంపీటీసీలు,జడ్పీటీసీ హాజరుకావాలని ఆయన కోరారు.

మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రమీలకు ఉత్కృష్ట్ సేవ పతకం రావడం సంతోషకరం -జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ ప్రమీలను సన్మానిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్, మే 11, ప్రభాతవార్త:
మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రమీలకు అతి ఉత్కృష్ట్ సేవ పథకం రావడం సంతోషకరం అని జిల్లా ఎస్పి ఎన్.కోటి రెడ్డి అన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ప్రమీలకు అతి ఉత్కృష్ట్ సేవ పథకం హోంమంత్రి మహమూద్ అలీ ఇటీవల సత్కరించడం జరిగింది. ఈ విషయమై గురువారం జిల్లా ఎస్పి ఎన్.కోటి రెడ్డి సీఐ ప్రమీల అభినంధనలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఉమెన్ ఇన్స్పెక్టర్ ప్రమీల సేవలను గుర్తించి ఇట్టి పథకం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జిల్లాలోని మహిళా అధికారులందరు ప్రమీలను ఆదర్శంగా తీసుకొని పని చేయాలని సూచించారు. కష్టపడి పని చేసే అధికారులకు, సిబ్బందికి ఎల్లపుడూ గుర్తింపు లబిస్తుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉమెన్ పోలీస్ స్టేషన్ వర్టికల్ లో గత సంవత్సరంలో వికారాబాద్ జిల్లా ఉమెన్ పోలీస్ స్టేషన్ మొదటి స్థానంలో రావడం జరిగిందని పేర్కొన్నారు. ఉమెన్ పోలీస్ స్టేషన్ వర్ట

మాట్లాడుతున్న శ్రీనివాస్, సంతోష్ యాదవ్

యాదవ కులాన్ని కించపరిస్తే సహించేది లేదు

కంటోన్మెంట్,మే 11 ప్రభాతవార్త: టీపిసిసి అధ్యక్షుడు, మల్కాజిగిరి ఎంపీ రేవంత్‌రెడ్డి యాదవ కులాన్నీ కించపర్చే విధంగా వాఖ్యలు చేసినందుకు తగిన గుణపాఠం చెబుతామని కంటోన్మెంట్ యాదవ సంఘం అధ్యక్షుడు, బిఆర్ఎస్ నేత సి.సంతోష్ యాదవ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్‌లు హెచ్చరించారు. గురువారం మారేడ్‌పల్లిలో వారు మాట్లాడుతూ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను, యాదవ కులాన్నీ కించపర్చే విధంగా అనుచిత వాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. ప్రజల సంక్షేమానికి, యాదవ కులాభివృద్ధికి పాటుపడుతున్న మంత్రి తలసానిపై వ్యక్తిగత విభుదాలున్నా, పార్టీని విమర్శించాలన్నా ఆయనకున్న హోదాను దృష్టిలో ఉంచుకొని మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ డైరెక్టర్లు బత్తుల నారాయణ,దేవుల పల్లి శ్రీను,బిఆర్ఎస్ నాయకులు ఉమా శంకర్, ఎస్.రాము తదితరులు పాల్గొన్నారు.

58,59 జీవోలో ఇళ్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలి

మాట్లాడుతున్న జక్కుల మహేశ్వర్‌రెడ్డి

కంటోన్మెంట్, మే 11 ప్రభాతవార్త: ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న నిరుపేదల స్థలాలపై క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం విడుదల చేసిన 58,59 జీవో ప్రకారం తమ తమ స్థలాలను క్రమబద్ధీకరణ చేసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం 1వ వార్డులోని చిన్నతోకట్ట, సంజీవయ్య నగర్ కాలనీ ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ప్రతాజ్, దిలీప్ సాయి తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభకనబర్చాలి : కొంతం దీపిక

అడ్డగుట్ట,మే 11 ప్రభాతవార్త: వేసవిలో విలువైన సమయాన్ని వృధా చేయకుండా చదువుతోపాటు క్రీడారంగాల్లో ప్రతిభకనబర్చేందుకు విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. గురువారం మోండాలోని ఆదయ్యనగర్‌లో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్, అమన్ వేదిక, కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో సమ్మర్ క్యాంప్ నిర్వాహకురాలు లక్ష్మి, బిజెపి నాయకులు కొంతం నరేశ్,వీరవర్ధన్ గౌడ్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : ముప్పిడి గోపాల్

కంటోన్మెంట్, మే 11 ప్రభాతవార్త: ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, తెలుగురాష్ట్రాల్లో టిడిపి అధికారంలోకి రావాలని స్వామి వారిని వేడుకున్నట్లు కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన టిడిపి నేత ముప్పిడి గోపాల్ తెలిపారు. గురువారం ఆయన యాదాద్రిలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కుటుంబసభ్యులతో కలిసి పూజలు నిర్వహించారు. స్వామి వారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయన్నారు.

మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి : గోపాలక్రిష్ణ దాస్

తిరుమలగిరి,మే 11 ప్రభాతవార్త: దైవరాధన చేయడం వలన మానసిక ప్రశాంతత కలుగుతుందని సాయిబాబా దేవాలయ వ్యవస్తాపకులు గోపాల క్రిష్ణదాస్ అన్నారు. గురువారం కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధి టీచర్స్ కాలనీలోని సాయిబాబాదేవాలయంలో 18వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో చుట్టుపక్కల కాలనీలకు చెందిన సాయిబాబా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకుడు గోపాలక్రిష్ణదాస్ మాట్లాడుతూ దైవరాధన చేయడం వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా అదివారం హన్‌మాన్ జయంతి వేడుకలు సాయిబాబా ఆలయంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హన్‌మాన్ జయంతి వేడుకల్లో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

కబీర్‌నగర్‌లో కుంభాభిషేకం

యూసుఫ్‌గూడ, మే 11, ప్రభాతవార్త : కబీర్‌నగర్, మోతీనగర్ ఎక్స్‌టేన్షన్‌లోని శివరామాంజనే దేవాలయం విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేకం మహోత్సవంలో భాగంగా రెండవరోజు గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి పూజ, పుణ్యాహవచనం, గోపూజ, వాస్తు బలిహరణ, దేవాతా మూలమంత్ర హోమములు, జలాధివాస హోమములు, చతుర్వేద పారాయణం, పంచసుక్త హోమములు, సాయంత్రం ప్రజోశకాల పూజ, క్షీరాధివాసం, అష్టదిక్షు బలిహరణ, వర్గనీ కుంభ, కలాకుంభ, ఆవాహన పూజ, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాద వినియోగం, తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. జలాధివాస హోమములో పెద్ద సంఖ్యలో భక్తులు వేదపండితులు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

మోతీనగర్ శ్రీశృంగేరి శారద శంకర మఠంలో...

మోతీనగర్ ప్రాంతంలోని శ్రీశృంగేరి జగద్గురు మహాప్రస్థానం, శ్రీశారదాంబ నూతన పంచలోహ విగ్రహ ప్రతిష్ట ఆలయ చతుర్విన్, సతీతమ వార్షికోత్సవ వేడుకలు రెండవరోజు గురువారం ఘనంగా జరిగాయి. ఉదయంనుంచే శ్రీచంద్రమౌళిశ్వర ఆదిశంకర భగవాత్‌పాదులకు విశేష అలంకారము అర్చనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీశృంగేరిజగద్గురు మహాప్రస్థానం సియిఒ అడ్మినిస్ట్రేటర్ పద్మశ్రీ డాక్టర్ వీఆర్ గౌరిశంకర్, శాఖాదిపతి శివకుల శ్రీరామచంద్రమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కూల్చివేసిన మూత్రశాలను తిరిగి నిర్మించాలి

గోషామహల్, మే 11 ప్రభాతవార్త: బేగంబజార్ డివిజన్ పరిధిలోని కూల్చివేసిన మూత్రశాలను తిరిగి నిర్మించాలని కోరుతూ గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్(బిలాల్) అన్నారు. కూల్చివేసిన మూత్రశాలను నిర్మించాలని జోనల్ కమిషనర్ రవికిరణ్‌కు నందకిషోర్‌వ్యాస్, పూజవ్యాస్‌లు కలిసి వినతిపత్ర అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేగంబజార్ డివిజన్ పరిధి ప్రధాన వ్యాపార వాణిజ్య కేంద్రమన్నారు. ఇక్కడి వివిధ జిల్లాలనుంచి కొనుగోలుదారులు వస్తుంటారన్నారు. దీనికి తోడు స్థానిక వ్యాపారులకు,ఇతర జిల్లాలనుంచి వచ్చే కొనుగొలుదారులకు మూత్రశాల అవసరమన్నారు. తెలంగాణ మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్ కూల్చివేసిన ప్రాంతంలో మూత్రశాలను నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను ఆదేశించి నట్లు తెలిపారు.చంద్రకిరణ్ బస్తీని త్వరలో ఆప్రాంతాలను సందర్శించడం జరుగుతుందని జోనల్ కమీషనర్ తెలిపినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శైలేందర్‌కురుమ,పప్పు,జగపతి పాల్గొన్నారు.

నగరంలో జరిగిన ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి ఎన్‌టిఆర్

బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ

హైదరాబాద్, మే 11,ప్రభాతవార్త: తెలుగు జాతి జర్వించదగ్గ వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్ హీరో నందమూరి బాలకృష్ణ అన్నారు. ఈమేరకు గురువారం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో రీసెర్చి ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరైన బాలకృష్ణ ఎన్‌టిఆర్ సేవలను గుర్తుచేశారు. ఈసందర్భంగా వైద్యరంగంలో విశేష సేవలు అందించిన డా.సోమరాజు,కార్డియాలజిస్టు నాగేశ్వర్‌రావు, డిఎన్‌కుమార్ కార్డియాలజిస్టు, బిఆర్‌ప్రసాద్ ఆర్థోపెడిక్‌లను సన్మానించారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రజా జీవితంలోకి వచ్చి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి భావితరాలకు స్ఫూర్తి ప్రధాతగా నిలచారని కొనియాడారు. తన తల్లి బసవతారకం క్యాన్సర్‌తో మరణించిన తర్వాత ఆమెలా పేదలకు మరణం సంభవించరాదన్న మంచి ఆశయంతో ప్రపంచస్థాయి అత్యాధునిక క్యాన్సర్ చికిత్సను అందుబాటైన ధరలలో అందించాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రిని స్థాపించడం జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకు ఈలక్ష్యాన్ని మరవకుండా పేదలకు సేవలందించడంలో సంస్థ ఎన్నో మైలురాళ్లను అవార్డులను సాధించడం గర్వ కారణమన్నారు. ఈసందర్భంగా హాస్పిటల్ నడపడంలో సహాయమందిస్తున్న దాతలకు ,తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బసవతారకం ఆసుపత్రి ఆధ్వర్యంలో జరుగుతున్న వైద్య సేవలు వివరించారు.

డాక్టర్‌ను సన్మానిస్తున్న బాలకృష్ణ

సుందరయ్యపార్కును 'బెస్ట్ పార్కు'గా అభివృద్ధి చేస్తా

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, మే 11 ప్రభాతవార్త: నగరంలోని సుందరయ్యపార్కును 'బెస్ట్ పార్కు'గా అభివృద్ధి చేయబోతున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకుని తిరిగి పార్కును పునరుద్ధరించే కార్యక్రమాన్ని రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, జిహెచ్ఎంసి యుబిడి డైరెక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, మేనేజర్ భాస్కర్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోజెస్, మన్నె దామోదర్‌రెడ్డి, వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, బిఆర్ఎస్ నేతలు బబ్లు, అయిలినేని కిషన్‌రావు, ఆర్.జయదేవ్, లక్ష్మీగణపతి దేవాలయం చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, సంతోష్‌గౌడ్, బిజెపి నేతలు గడ్డం నవీన్, గోపి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠాగోపాల్ మాట్లాడుతూ దాదాపు రూ.కోటి వ్యయంతో ఆహ్లాదకరమైన వాతావరనాన్ని కల్పించే విధంగా పచ్చదనాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఓపెన్ జిమ్, పిల్లల ఆటల పరికరాలను ఏర్పాటుచేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇంకా ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. వాకర్స్‌కు అనుగుణంగా పార్కును మరింత అభివృద్ధి చేయడం జరిగిందని, పార్కులో ఓపెన్ జిమ్‌తో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేశామని, పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించామన్నారు. కార్పొరేటర్ రవిచారి మాట్లాడుతూ డివిజన్‌లో పార్కుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం:

డిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్

అల్వాల్, మే 11 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని డిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ పేర్కొన్నారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమం గురువారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని హరిజన బస్తీ, తెనుగు బస్తీ, కటిక బస్తీ, కుమ్మర బస్తీలులో జరిగింది. పాదయాత్రలో బాగంగా ప్రజా సమస్యలను నందికంటి అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఐదు వందలకు గ్యాస్ సిలిండర్, నిరుద్యోగ భృతి, యువతకు ఉద్యోగ భద్రత, నిత్యావస సరుకులు, పెట్రో, డీజిల్ ధరలు తగ్గించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని కాంగ్రెస్ పార్టీ నిరంతరంగా కొనసాగిస్తుందన్నారు.కార్యక్రమంలో సీనియర్ నేతలు చంద్రశేఖర్, దోలి రమేష్, సంజీవ్ కుమార్, రవీందర్ రెడ్డి, బలరాం, పాతాలు, సంతోష్ రెడ్డి, వీనస్ మేరి, విజయలక్ష్మీ, సుహాషిని, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

నేడు నాయిని నరసింహారెడ్డి క్రికెట్ లీగ్-2 ఫైనల్

ధర్నాచౌక్, మే 11, ప్రభాతవార్త: నాయిని నరసింహారెడ్డి క్రికెట్ లీగ్-2 సెమీ ఫైనల్ మరియు ఫైనల్ మ్యాచ్ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జరగనున్నాయని నాయిని నరసింహారెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. నాయిని నరసింహారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో నాయిని క్రికెట్ లీగ్-2 కొనసాగుతున్న విషయం తెలిసినదే. గురువారం జరిగిన నాలుగవ రౌండ్ మ్యాచ్‌లను టీఎస్ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ క్రికెట్ లీగ్-2 లో యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. శుక్రవారం మాజీ హోంమంత్రి నాయిని నరసింహారెడ్డి జయంతి వేడుకలు ముషీరాబాద్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నాయిని నరసింహారెడ్డి జయంతి వేడుకలలో భాగంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు శుక్రవారం ముగుస్తాయని, ముగింపు వేడుకలకు ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నేతలు హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, నాయిని అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఈ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయిని ఫౌండేషన్ ఉపాధ్యక్షులు నాయిని దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు సిరిగిరి శ్యాం, కల్వగోపి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్: ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, మే 11 ప్రభాతవార్త : పేదలకు సిఎం రిలీఫ్‌ఫండ్ వరం లాంటిదని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. గురువారం గోల్నాకలోని తన కార్యాలయంలో 48వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఖరీదైన వైద్యం పొందిన పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుకోవడం జరుగుతున్నదని చెప్పారు. ఈ సంక్షేమ కార్యక్రమాలు రాజకీయాలకు, కులాలకు, వర్గాలకు అతీతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.

పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల జయంతి

చిక్కడపల్లి, మే 11 ప్రభాతవార్త: పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల వారి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ సాయి మ్యూజిక్ అకాడమి ఆధ్వర్యంలో 'నవరత్నమాల' పేరుతో సామూహిక సంకీర్తనార్చన కార్యక్రమం పాలెంలో అకాడమి డైరెక్టర్ వసుధామూర్తి ఆధ్వర్యం లో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలిండియా రేడియో టీవీ కళాకారుడు గౌరీభట్ల లక్ష్మణమూర్తి శిష్యులతో కలిసి స్వామివారికి అన్నమయ్య స్వరార్చన నిర్వహించారు. పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల వారి సంకీర్తనలను ఈ సందర్భంగా ఎంతో అద్భుతంగా ఆలపించారు.

జీవితం మీద విరక్తితో డ్రైవర్ ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి, మే 11 ప్రభాతవార్త : జీవితం మీద విర్తకి చెందిన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ శ్రీ కాంత్ కథనం ప్రకారం..... మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన యాదిగిరి (25) వృత్తి రీత్యా డ్రైవర్.చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవటంతో బంధువుల వద్ద కొంత కాలం ఉన్నతరా్వత శ్రీకాంత్ రాజేంద్రనగర్ వచ్చాడు.ఎర్రబోడ చైతన్య విల్లాస్ కాలనీలో ఉన్న చెరుకులు విక్రయించే గోదాంలో సంవత్సరం నుంచి పనిచేస్తున్నాడు. శ్రీకాంత్‌కు అన్ని చెడు అలవాట్లు ఉన్నాయి. చెరుకులు విక్రయించే డబ్బులు సరిగ్గా శ్రీకాంత్ దుకాణం యజమానికి ఇచ్చేవాడు కాదు. ఈ విషయంలో దుకాణం యజమాని శ్రీకాంత్‌ను మందలించాడు. కాగా బుధవారం రాత్రి శ్రీకాంత్ చెరుకులు నిల్వ ఉంచిన షెడ్ కర్రకు నైలాన్ తాడుతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శ్రీకాంత్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమారం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు.ఈ కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గాజులరామారం డివిజన్‌లో ఎమ్మెల్యే ప్రగతి యాత్ర

జీడిమెట్ల, మే 11 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ పరిధిలో గురువారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రగతి యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా రావినారాయణరెడ్డి నగర్ ఈస్ట్, ఫేజ్2, ఫేజ్3లలో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలలో కోట్ల రూపాయల నిధులతో పూర్తి చేసిన భూగర్భ డ్రైనేజీ పనులు, సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఈ రూపాదేవి, డీజీఎం అప్పలనాయుడు, ఏఈ కళ్యాణ్,మేనేజర్ రోహిణి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

పేట్‌బషీరాబాద్,మే11 ప్రభాతవార్త:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామంలో నూతనంగా చేపడుతున్న ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ భవనం మొదటి అంతస్తు నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేను పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో సొసైటీ అధ్యక్షుడు కృష్ణ, ఉపాధ్యక్షుడు యాదమ్మ, సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

అభివృద్ధిని కొనసాగిస్తాం: కార్పొరేటర్ జితేందర్‌నాథ్

అల్వాల్, మే 11 ప్రభాతవార్త: ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిని నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని ప్రశాంత్ విహార్ కాలనీ, భరత్‌నగర్‌లో 1.50లక్షలు వ్యయంతో ఏర్పాటు చేయనున్న థీమ్ పార్కు, మంచి నీటి పైపులైను, బిటి రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహాయ సహకారాలుతోనే అభివృద్ధి సాధ్యం అవుతోందని జితేందర్‌నాథ్ తెలిపారు. ఇటీవల కొంత కాలంగా కాలనీల సంఖ్య విపరీతంగా పెరిగిందన్నారు. ప్రజలకు అవసరమైన కనీస వసతులను దశల వారీగా కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సునీల్, డిఇ మహేష్, డిజిఎం భాస్కర్, మేనేజర్ స్వాతి బిఆర్ఎస్ నేతలు సురేందర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, మల్లిఖార్జున్, సంజీవ, పరమేష్, సతీష్, హరి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, మే 11 ప్రభాతవార్త : కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం కార్పొరేషన్ 6,7.వార్డుల పరిధిలో ఉన్న హిదాయతుల్లా పాఠశాలలో కార్పొరేటర్ పద్మావతితో కలిసి మేయర్ మహేందర్‌గౌడ్ కంటి వెలుగు కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు కంటి చూపును మెరుగు పర్చాలన్న సంకల్పంతో సీఎం కేసీఆర్ గ్రామ గ్రామాన కంటి వెలుగు కేంద్రాలు ఏర్పాటు చేయిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు లక్షలాది మందికి ఉచితంగా కళ్ల పరీక్షలు జరిపి, అద్దాలు కూడా ఉచితంగానే పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, నదీం తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ ఆర్ఐ పరమేశ్వరరెడ్డి సస్పెన్షన్

జీడిమెట్ల, మే 11 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ ఆర్ఐ పరమేశ్వర్‌రెడ్డిని విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.పరమేశ్వర్‌రెడ్డి ఆర్ఐగా భాద్య తలు చేపట్టినప్పటి నుంచి నేటి వరకు అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని సుమారు 2500 ఇళ్ళ నిర్మాణాలు చేపట్టినట్లు రెవెనూ అధికారులు గుర్తించారు. ఈ అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోకుండా స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపట్టిన కబ్జాదారుల నుంచి సుమారు రూ.3లక్షలు లంచంగా వసూలు చేసి అందులో రూ.1.5లక్షలు ఆర్ఐ పరమేశ్వరరెడ్డి తీసుకోగా, మిగతా రూ.1.5లక్షలు సిబ్బంది పంచుకునేవారు. ఒకవేళ కబ్జాదారులు ఆర్ఐ పరమేశ్వర రెడ్డి డిమాండ్ చేసిన డబ్బులు ఇవ్వకుంటే నిర్మాణాలను కూల్చివేస్తామని బెదిరించేవాడని, ఇతని అక్రమాలపై కొంత మంది ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదులు చేశారు. ఫిర్యాదు మేరకు ఆర్ఐ పరమేశ్వర రెడ్డి తన విధులను ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడినందుకు కలెక్టర్ విధుల నుంచి సస్పెండ్ చేశారు.

అభివృద్ధిలో దూసుకెళ్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం : ఎమ్మెల్యే

మైలార్‌దేవ్‌పల్లి,మే 11 ప్రభాతవార్త : ప్రేమావతిపేట్‌లో నూతనంగా నిర్మిస్తున్న యూత్ భవనాన్ని గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు.అనంతరం ప్రేమావతిపేట్ దళితబస్తీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమావతి పేట్‌లో త్వరలో పేదపిల్లల కోసం మినీ ఫంక్షన్‌హాల్‌ను నిర్మిస్తామని తెలిపారు. అభివృద్ధిలో రాజేంద్రనగర్ నియోజకవర్గం దూసుకెళ్తున్నదని ఆయన తెలియజేశారు.కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ నరేందర్,డివిజన్ అధ్యక్షులు ప్రేమ్‌గౌడ్,మాజీ అధ్యక్షులు సరికొండ వెంకటేష్,యువజన విభాగం అధ్యక్షుడు అక్కెం రఘు యాదవ్,గుమ్మడి రఘు కుమార్, ఎడ్లకాడి సూర్యం,గోల్కొండ ఉపేందర్, మజ్జిగ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మతి స్థిమితం లేని యువకుడు టవర్ ఎక్కి హల్‌చల్

మైలార్‌దేవ్‌పల్లి,మే 11 ప్రభాతవార్త : మతి స్థిమిత్తం లేని ఓ యువకుడు విద్యుత్ హైటెన్షన్ వైర్లు ఉన్న టవర్ మీదకు ఎక్కి అక్కడ నుంచి కిందికి దూకుతానని కేకలు వేసిన సంఘటన గురువారం సాయంత్రం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ శ్రీ కాంత్ కథనం ప్రకారం.....మతి స్థిమితం లేని ముప్పై రెండు సంవత్సరాలు వయస్సు గల యువకుడు గురవారం సాయంత్రం పిడిపి చౌరస్తా వద్ద విద్యుత్ హైటెన్షన్ టవర్ మీదకు ఎక్కాడు.అక్కడ నుంచి కిందికి దూకుతానని యువకుడు కేకలు వేశాడు.సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని మతి స్థిమితం లేని యువకుడిని కిందికి దింపటంతో పరిస్థితి సద్దుమణిగింది.

మాసబ్‌చెరువును కాపాడండి : అఖిలపక్ష నాయకులు

పట్టించుకోని ఇరిగేషన్, రెవెన్యూ ,మున్సిపల్ అధికారులు...

గేటు తొలగించాలని కమిషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న అఖిలపక్షం

తుర్కయంజాల్, మే 11 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో మాసాబ్ చెరువుపై రియల్ మాఫియా కన్ను పడింది. రాత్రివేళ గుట్టు చప్పుడు కాకుండా వందల కొద్ది టిప్పర్లతో మట్టిని డంప్ చేస్తున్న ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, పట్టించుకున్న పాపాన పోవడం లేదు, సాగర్ రహదారి వెంట గ్రీన్‌షెడ్ నెట్ కంచగా ఏర్పాటు చేసి రాత్రి 11 గంటల దాటిన తర్వాత మట్టిని డంప్ చేస్తున్నారు. తాజాగా తెర వెనుక ఉన్న పెద్దలు ఎవరు అఖిలపక్షాల నాయకులు ఎంత మొరపెట్టుకున్నా ధర్నాలు చేసిన మాసబ్‌చెరువులో మట్టి ఆపటం లేదు. మట్టి పోయించడానికి కారణం ఎవరు ఎవరి అండదండలతో యదేచ్ఛగా కెమికల్ మట్టిని డంప్ చేస్తూ చెరువు ఎఫ్‌టిఎల్ ప్రాంతాన్ని ఆక్రమించే పనిలో నిమగ్నమయ్యారు. సర్వే నెంబర్ 205లోని 12 ఎకరాల పట్టా భూమి ద్వారా నీటిని బయటకు 2016 ఇరిగేషన్‌శాఖ నుంచి నిరభ్యంతర ప్రాంతం పొందినట్లు సమాచారం. దీనికి అప్పటి తుర్కయంజాల్ పంచాయతీ పాలకవర్గం మాకు ఏ ఇబ్బంది లేదు అంటూ లెటర్ ఇవ్వడం వివాదానికి దారి తీసింది. తరువాత కొన్ని రోజులకు ఈ విషయం ఈ నోట ఆ నోట బయటకు పొక్కడంతో ఎన్ఎసిని రద్దు చేయాలని పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నంతదానిని ప్లాట్లుగా మార్చుకునే కుట్ర చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేశారు. నేటికీ ఎన్ఓసి ఈ భూమిని వెంచర్‌గా మార్చి ప్లాట్లను విక్రయించిన రద్దు కాలేదని సమాచారం. అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంపై ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా మట్టిని డంప్ చేస్తున్న భూమిలో 5 నుంచి 7 అడుగుల మేరకు నీరు నిలిచే ఉంది. ఎన్నోసార్లు ఇరిగేషన్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు. వేసవికాలం కావడం తూము నుంచి నీరుని బయటకు పంపుతుండడంతో ఇదే సరైన సమయంగా భావించి రాత్రి వేళల్లో ఎఫ్‌టిఎల్ ప్రాంతంలో మట్టిని నింపే పనులు జోరుగా కొనసాగుతున్నాయన్నారు. కురిసిన భారీ వర్షాలకు చెరువు నిండా నీరు నిండి 50 ఏళ్ల తర్వాత అలుగు పారిన విషయం తెలిసిందే. ఆ సమయంలో చెరువు సికం భూమితో పాటు బఫర్ జోన్లలో పెద్ద ఎత్తున నీరు నిలిచింది. వరుసగా మూడేళ్లుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో చెరువు నీటిమట్టం తగ్గడం, ఇబ్బందులు తప్పవనేది రియల్ వ్యాపారుల కుట్ర. దీనికి కొందరు అధికారులు అండగా నిలబడడంతో గతంలోనే పని అయ్యేలా చేయాలని చూశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ చెరువు మట్టి డంపింగ్ ఆపపోతే కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. రాత్రి వేళలో అఖిల పక్ష నాయకులు నిద్ర లేకుండా మాసాబ్ చెరువుని కాపాడుతామని తెలియజేశారు. అదేవిధంగా రోడ్డుపై గేటు పెట్టుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆ గేటును అడ్డుపెట్టుకొని మట్టి డంపింగ్ చేస్తున్నాడని ఆ గేటును తొలగించాలని కమిషనర్ సాబేర్ ఆలీకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వెంటనే ఆ గేటును తొలగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో కాలనీవాసులు భాగస్వాములు కావాలి : కార్పొరేటర్ రంగ నరసింహగుప్తా

ఎల్.బి.నగర్ మే 11 ప్రభాతవార్త : అభివృద్ధి విషయంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు భాగస్వాములు కావాలని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగ నరసింహగుప్తా కోరారు. చైతన్యపురిడివిజన్ చైతన్యపురి సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, శివాలయం ధర్మకర్తల కమిటీ ఆధ్వర్యంలో చైతన్యపురి పెట్రోల్‌బంక్, ఐసిఐసిఐబ్యాంక్ మధ్యలో నూతన ఆర్చి ముఖ ద్వారం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యమ్రానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ నర్సింహగుప్తా హాజరయ్యారు. కార్యక్రమంలో కాలనీ వాసులు సిద్దేశ్వర, లక్ష్మణచారి, గోవర్ధన్‌రెడ్డి, రామచంద్రరెడ్డి, పరంధాములు, రాంగోపాల్, సీతారామయ్య, అంజయ్యగుప్త తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి ఫలితాల్లో లార్డ్స్ జయకేతనం

విద్యార్థులను అభినందించిన బీరప్ప, శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు

సరూర్‌నగర్, మే 11 ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్షల్లో బాలాపూర్ మండలంలోని లార్డ్స్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు జయకేతనం ఎగుర వేశారు. వెలువడిన ఫలితాల్లో వంద మందికి పైగా విద్యార్థులు ఎ గ్రేడ్‌ను సాధించారు. ఈ సందర్భంగా లార్డ్స్ విద్యా సంస్థల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్‌ఛైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డిలు అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సిద్దాల శ్రీలత, బెర్లు అనూరాధ, వివిధ బ్రాంచ్‌ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి ప్రధాని మోడి కృషి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, మే 11 ప్రభాతవార్త : ప్రధాని మోడి దేశాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లో ఆమె ఆధ్వర్యంలో బిజెపి వాల్ రైటింగ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని మోడి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై వారిపట్ల అభిమానంతో వాల్‌పెయింటింగ్ కార్యక్రమాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమంకోసం కేంద్ర ప్రభుత్వ ం ఎంతో కృషి చేస్తుందన్నారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌర దేవేందర్, తులసి, సందీప్, రాజు, ఉదయ్, యశ్వంత్, దినేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి పరీక్షా ఫలితాలలో వనస్థలిపురం నాగార్జున, భాష్యం, లోటస్ ల్యాప్ పాఠశాలల విజయకేతనం

విద్యార్థులను అభినందిస్తున్న ఛైర్మన్ విఠల్‌రెడ్డి

విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం సిబ్బంది

వనస్థలిపురం, మే 11 ప్రభాతవార్త : వనస్థలిపురం నాగార్జున విద్యా సంస్థల విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. 44 మంది జిపిఎ 10 పాయింట్లు, 53 మంది 9.8, 200 మంది 9.5, 398 మంది 9కి పైగా పాయింట్లు సాధించినట్లు విద్యా సంస్థల ఛైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి తెలిపారు. 10 పాయింట్లు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎఓ శేషారావు, డీన్ ఎస్.రాజశేఖర్, ప్రిన్సిపల్స్, ఇంఛార్జిలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భాష్యంలో పాఠశాలలో... వనస్థలిపురం భాష్యం పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. 26 మంది జిపిఎ 10 పాయింట్లు, 26 మంది 9.8, 26 మంది 9.7, 15 మంది 9.5 పాయింట్లు సాధించినట్లు పాఠశాల జడ్ఇఓ అంకమ్మరావు తెలిపారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులలో 98.9శాతం ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.సుజాత, లిటిల్ చాంప్స్ ప్రిన్సిపల్ హేమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లోటస్ ల్యాప్‌లో... వనస్థలిపురం లోటస్ ల్యాప్ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు లోటస్ ల్యాప్ విద్యా సంస్థల ఛైర్మన్ వి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమ పాఠశాలనుండి హాజరైన 133 మంది విద్యార్థులలో 14 మంది జిపిఎ 10 పాయింట్లు, 70 శాతం మంది 9పాయింట్లకుపైగా ఉత్తీర్ణతసాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ మంజులారెడ్డిలు అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి చేయూతనిచ్చిన ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు : ఎమ్మెల్యే బలాల



సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలాల, ఎస్ఇ, డిఇ తదితరులు

మలక్‌పేట, మే 11 ప్రభాతవార్త : మలక్‌పేట నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేసేందుకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. గురవారం ఆజంపురా డివిజన్‌లో యూపీహెచ్‌సీ అవరణలో రూ. 13.35కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11కేవీ డబీర్‌పురా సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో తలెత్తే విద్యుత్ సమస్యలను నివారించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటుచేసి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. డబీర్‌పురా సబ్ స్టేషన్ ఏర్పాటు ద్వారా షా కాలనీ, అంజుమన్, ఫర్హత్‌నగర్, షేక్ ఫయాజ్ కి చమన్, నూర్‌ఖాన్ బజార్, కోమట్‌వాడీ, డబీర్‌పురా, ఆజంపురా, నాగాబౌలి, అబ్బాస్ వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాలకు సబ్ స్టేషన్‌నుండి విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. ఆయా పరిధిలో గృహావసరాల కనెక్షన్లు, 8200, వాణిస్య సముదాయాలు 450, పరిశ్రమలు 55 సర్వీసు వినియోగదారులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నేతలు మొహియుద్దీన్ ఆబ్రార్, సైఫుద్దీన్ షఫీ, టిఎస్‌పిడిసిఎల్ సిజిఎం నర్సింహ్మస్వామి, ఎస్ఇ బ్రహ్మం, ఎస్ఇ మాస్టర్ ప్లాన్ శ్రీనివాసాచారి, డీఈ హన్మంత్‌రెడ్డి, ఏడీఈ మాస్టర్ ప్లాన్ కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

శివసాయినగర్ బ్రహ్మోత్సవాల్లో తీగల పూజలు

సరూర్‌నగర్, మే 11 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్ కాలనీలోనున్న శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతిదేవాలయంలో దశమవార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ వారు ఘన స్వాగతం పలికి పూజలు చేయించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ తీగల సుభాష్‌రెడ్డి, సభ్యులు వెంకట కృష్ణారావు, సంతోష్‌రెడ్డి, వెంకట రమణ పాల్గొన్నారు. పూజల అనంతరం కమిటీ వారు అన్నదానం చేసి పల్లకీ సేవ జరిపి ఉత్సవాలను ముగించారు.

మట్టి వినాయకులనే వాడాలి : డాక్టర్ భరత్‌గురూజీ

ఎల్.బి.నగర్ మే 11 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు రానున్న వినాయక చవితి పండుగకు మట్టి గణపతి విగ్రహాలనే వాడాలని సత్యశ్రీ గురుపీఠాధిశులు డాక్టర్ భరత్‌గురూజీ పేర్కొన్నారు. రాబోయే వినాయకచవితి పండుగకు మట్టి వినాయకుడిని పూజించండి, పర్యావరణాన్ని కాపాడండి అనే నినాదంతో జై గణేష్ భక్త సమితి తెలంగాణ వారి క్యాలెండర్‌ని గురువారం లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మన్ హెల్త్ క్యాంప్స్ డాక్టర్ బి.విజయరంగాతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు పండుగలు నిదర్శనమని పర్యావరణానికి ఇబ్బంది కలిగే విధంగా పండుగలు చేసుకోవద్దని సూచించారు.

స్నేహపురి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్సవాలు

ఎల్.బి.నగర్ మే 11 ప్రభాతవార్త : కొత్తపేట డివిజన్ స్నేహపురికాలనీ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పలు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయం చైర్మన్ ఉండవల్లి వంశీ తెలిపారు. 13వ తేదీ శనివారం శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ దత్త బృంద సమాజం ఆధ్వర్యంలో 18 అధ్యాయములు, 701శ్లోకంలో సంపూర్ణ భగవద్గీత పారాయణం నిర్వహిస్తున్నామని తెలిపారు. 14వతేదీ ఆదివారం శ్రీహనుమత్ జయంతి సందర్భంగా పంచామృత సహిత విశేష అభిషేకములు, పంచసూక్తములు, 11 సార్లు మన్యసూక్త హోమములు, పుష్పయాగము తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 15వ తేదీ సోమవారం 12సార్లు శ్రీవిష్ణు సహస్రనామ పారాయణము నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

వధువు పెళ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

కానుకలు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

ఎల్.బి.నగర్, మే 11 ప్రభాతవార్త : ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన వధువు పెళ్లికి మంగళసూత్రం, మెట్టెలు, చీరె, గాజులు విరాళం విరాళంగా అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తిరుమలగిరి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వధువు అంజలి వివాహంకోసం నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్‌గుప్తా గురువారం ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఫౌండేషన్ ఛైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా చేతుల మీదుగా మంగళ సూత్రం, మెట్టెలు,చీర, గాజులు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ ఆర్య వైశ్యులకు మాత్రమేకాకుండా అన్ని కులాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన వధువుల పెళ్లిళ్లకు సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వధువు తల్లిదండ్రులు వెంకటస్వామి, రాధ, మణి, నాయకులు కుమార్‌గౌడ్, సూర్యప్రకాష్, నరేష్ పాల్గొన్నారు.

నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు : ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యే భేతి, కార్పొరేటర్లు

నాచారం, మే 11 ప్రభాతవార్త: నాచారం డివిజన్, రామంతాపూర్ డివిజన్ల లోని వివిద ప్రాంతాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, కార్పోరేటర్లు సాయిజన్ శాంతిశేఖర్, బండారు శ్రీవాణివెంకట్రావుతో కలిసి వివిద అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేశారు. నాచారం రాఘవేంద్ర నగర్, సుమారు రూ.94.40లక్షలతో సావర్కర్‌నగర్‌లో సీసీరోడ్డు, హనుమాన్‌నగర్, బాబానగర్‌లో పైపులైన్ పనులకు వారు శంకుస్థాపనలు చేశారు. రామంతాపూర్ డివిజన్‌లో ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి కార్పోరేటర్ బండారు శ్రీవాణివెంకట్‌రావుతో కలిసి రూ.18లక్షల వ్యయంతో వివిద అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో నాచారం ఇన్‌స్పెక్టర్ నందీశ్వర్‌రెడ్డి, కాప్రా సర్కిల్ ఏఈ హరిలాల్, డిఈ రూప, ఏఈ లింగారావు, ఉప్పల్ సర్కిల్ ఎస్ఈ నాగేందర్, డిఈ నగామణి, ఏఈ శ్వేత, జనంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, బద్దం భాస్కర్‌రెడ్డి, సుధాకర్, సాయిజన్ శేఖర్, మేకల ముత్యంరెడ్డి, శ్రీరాం సత్యనారాయణ, విఠల్‌యాదవ్, కట్ట బుచ్చన్నగౌడ్, గంగిడి కృష్ణారెడ్డి, ఎండి ముస్తాక్, సూరం శంకర్, చాంద్ పాష, ప్రగతినగర్ అధ్యక్షుడు బొబ్బల వెంకటేశ్వర్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పేదింటి అమ్మాయి పెళ్లికి అర్థిక సహాయం

అర్థిక సహాయం అందిస్తున్న మల్కాజిగిరి సర్కిల్ అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్

నేరేడ్‌మెట్ మే11 ప్రభాతవార్త: మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడమే కాకుండా పేదవారికి అర్థిక సహాయం అందిస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు అని మల్కాజిగిరి సర్కిల్ అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ పేర్కొన్నారు.గురువారం నియోజకవర్గ పరిధిలోని వినాయక్ నగర్‌డివిజన్‌లో నివాసముండే పేదింటి బిడ్డ కావేరికి వివాహం కుదిరింది. తల్లిదండ్రులు పేదలు కావడంతో పెళ్ళి చేయడం కష్టంగా ఉందన్న విషయం తెలుసుకున్న శ్రీనివాస్, కన్వీనర్ గుండా నిరంజన్‌లు మల్కాజిగిరి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళగా వెంటనే రూ. 20వేల అర్థిక సహాయాన్ని అందించారు. ఈ మేరకు రూ. 20వేలు, గుండా నిరంజన్ రూ. 5వేలు, సురేష్ 1116లు కలిపి మొత్తం రూ. 26వేల రూపాయలను వారికి అందించారు. తమ ఇబ్బందులను తెలుసుకున్న వెంటనే తమకు అర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

రేవంత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి : దూదిమెట్ల

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఎల్.బి.నగర్ మే 11 ప్రభాతవార్త : యాదవ్, కురుమలకు పేడ పిసకడం రేవంత్ ముఖానికి పేడ కొట్టడం తెలుసని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని రాష్ట్ర షీప్ అండ్ గోట్ ఫెడరేషన్ ఛైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ హెచ్చరించారు. మంత్రి తులసాని శ్రీనివాస్‌యాదవ్‌పై రేవంత్‌రెడ్డి చేసిన పేడ పిసకడం పాలు పితకడ తెలుసని చేసిన వ్యాఖ్యలపై గురువారం నాగోల్ చౌరస్తాలో బాలరాజుయాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ యాదవ కురుమ సంఘం ప్రతినిధులు రేవంత్‌రెడ్డి ప్లెక్సీ కి పేడ కొడుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి చేసిన వాక్యాలు యాదవ, కురుమ కులస్తులను కించ పరిచే విధంగా ఉన్నాయని, పాలు పిండే, పేడ తీసే చేతులతోటే మేము నిన్ను రాజకీయ బొంద పెడతారని రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డిలాగా ఆర్టిఏ కింద దరఖాస్తులు పెట్టి బ్లాక్ మెయిల్ చేస్తూ భూకబ్జాలు చేసే సంస్కృతి యాదవ, కురుమ బిడ్డలకు తెలియదన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు సతీష్‌యాదవ్, నాయకులు దూదిమెట్ల శివయాదవ్, అంజయ్యకురుమ, మనోహర్, భిక్షపతి, విష్ణు, హరీశ్‌యాదవ్ పాల్గొన్నారు.

దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్న బిజెపి : అజీజ్‌పాషా

ఎల్.బి.నగర్ మే 11 ప్రభాతవార్త : దేశసంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్న బిజెపిని తరిమికొట్టాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పిలుపు అజీజ్‌పాషా పేర్కొన్నారు. బిజెపి హటావో దేశ్ బచావో ఇంటింటికి సిపిఐ పోరుయాత్ర 8వ రోజు సరూర్‌నగర్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో సిపిఐ రాష్ట్ర సమితి సబ్యులు కే.చందు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే నల్లధనాన్ని తీసుకువచ్చి పేదల అకౌంట్లో వేస్తామని చెప్పిన వాగ్దానాన్ని బిజెపి అమలు చేయకుండా, ఆదాని అంబానీ లాంటి కార్పోరేట్ శక్తులకు దేశ సంపద అప్పగిస్తున్నరని ఆరోపించారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రబుత్వాన్ని గెలిపిస్తే పేదలకు డబుల్‌బెడ్ రూమ్‌లను కట్టిస్తామని వాగ్దానంచేసి 9యేళ్లు గడిచిన నేటికీ పేదవాడి సొంత ఇంటి కల కలగానే మిగిలిపోయిందని, గ్రామీణ ప్రాంతంలో దళితులకు, గిరిజనులకు, బలహీనవర్గాలకు 3 ఎకరాల చొప్పున పంపిణీ చేసి రైతులను ఆదుకుంటామని చెప్పిన కేసీఆర్ ప్రబుత్వం నేటికీ ఎకరం కూడా పంచలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రబుత్వం కళ్లు తెరిచి హామీల నెరవేర్చాలని లేని పక్షంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా సమైక్య రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి ఎండి ఫైమీద, జిల్లా సమితి సబ్యులు బాతరాజు నరసింహ, పాపయ్య, కమలమ్మ, యాకూబ్ పాషా, జిల్లెల్ల కృష్ణ, సహిదాబేగం, శ్రీనివాస్, రాములు, విజయలక్ష్మి, కమిలి, శ్యామల, భాగ్య ,అంజమ్మ, మధు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాగోల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు

ఎల్.బి.నగర్ మే 11 ప్రభాతవార్త : నాగోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించారు. నాగోల్ ప్రబుత్వ పాఠశాలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల నోస అధ్యక్షుడు కందికంటి కన్నాగౌడ్ హర్షం ప్రకటించారు. ప్రబుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల అత్యుత్తమ బోధన విద్యార్థుల క్రమశిక్షణ కారణంగానే విద్యార్థులు ఫలితాలను సాధించడం పట్ల అభినందించారు.

ప్రాచీన ఆలయాల అభివృద్ధికి కెసిఆర్ ప్రాధాన్యత: మంత్రి సబితాఇంద్రారెడ్డి

మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న రాజా సంజయ్ గోపాల్ సైంచర్

సరూర్‌నగర్, మే 11 ప్రభాతవార్త: తెలంగాణలో ప్రాచీన ఆలయాల అభివృద్ధికి సిఎం కెసిఆర్ ప్రాధాన్యతనిస్తున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. జిల్లెలగూడలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర సా్వమి ఆలయానికి ప్రభుత్వం తరపున రూ.కోటి నిధులను మంజూరు చేయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం స్థానిక కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ ఛైర్మన్ రాజా సంజయ్ గోపాల్‌సైంచర్, కార్యనిర్వాహణాధికారి వై.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా పురాతన ఆలయాల్లో మెరుగైన వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం శివగంగ ఆలయానికి, తుక్కుగూడ ఫ్యాబ్‌సిటీ వెంకటేశ్వరసా్వమి ఆలయానికి, ఎల్‌బినగర్ ఆర్‌కెపురం ఖిలా మైసమ్మ దేవాలయానికి, బాలాపూర్ సంతాన వేణుగోపాల స్వామిఆలయానికి, జిల్లెలగూడ మత్స్యావతార వెంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.కోటి చొప్పున మొత్తం రూ.5 కోట్లు మంజూరయ్యాయని మంత్రి వివరించారు. వీటితో ఆయా దేవాలయాల్లో భక్తుల కోసం సౌకర్యాలు, ఇతర అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు రాఘవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మలిదశ ఉద్యమకారుని కుమార్తె వివాహానికి కొత్త మనోహర్‌రెడ్డి చేయూత

సరూర్‌నగర్, మే 11 ప్రభాతవార్త: తెలంగాణ మలిదశ ఉద్యమకారుడైన మీర్‌పేట్ లెనిన్‌నగర్‌నివాసి చిలువూరి రాజుచారి కుమార్తె వివాహానికి మహేశ్వరం నియోజకవర్గ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, కెఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్ కొత్త మనోహర్‌రెడ్డి చేయూతనందించారు. ఈ మేరకు ఆయన గురువారం రాజుచారి కూతురు వివాహానికి కావాల్సిన సామగ్రితో పాటు స్టీల్ వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని తెలంగాణ ఉద్యమకారులకు అండగా నిలబడుతానని స్పష్టం చేశారు.

విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి